305) నాట

ప॥ నిండె నిన్నిచోటులను నీమహిమలే। అండనే మొక్కేము నీకు నాదినారసింహా॥

చ॥ కూరిమి యిందిరమీద కోపము అసురమీద। తారుకాణనవ్వు దేవతలమీదను।

**************************************************************************************************



**************************************************************************************************

ఆరీతి నీకొలు విట్టే అహోబిలముమీద। నాదుకొనె నీనేరుపు నారసింహా॥

చ॥ కరుణ ప్రహ్లాదుమీద గన్నులు దిక్కుల మీద। సరిచేతులు పేగులజంధ్యాలమీద।

గరిమ నీనటనలు ఘనప్రతాపముమీద। తిరమాయ నీకోరిక దివ్యనారసింహా॥

చ॥ శాంతము లోకముమీద శౌర్యము శత్రులమీద। కాంతులెల్లా తనదివ్యకాయముమీద।

చింతదీర వినోదము శ్రీవేంకటాద్రిమీద। సంతతమై నీకు జెల్లె జయనారసింహా॥